సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం । 23 । నవంబర్ । 2022



కలెక్టర్ దృష్టికి ఏజెన్సీ సమస్యలు
రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి 8లో



దళారుల బెడద.. ధరల పతనం
- కించుమండలో వ్యాపారుల సిండికేట్
- గిట్టుబాటు ధర లేక గిరిజన రైతుల ఆవేదన 8లో

గిరిజన యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం
- స్మార్ట్ కార్యక్రమంపై అవగాహన
- గిరిజన యువతకు చింతపల్లి, చింతూరు ఏఎస్పీలు ప్రతాప్ శివకిషోర్, మహేశ్వరరెడ్డి సూచనలు 8లో



న్యూస్‌రీల్

రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌కు హోసన్నా విద్యార్థులు



రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌కు ఎంపికైన హోసన్నా విద్యార్థులతో ఉపాధ్యాయులు

అడ్డతీగల: రాష్ట్ర స్థాయిలో త్వరలో జరగనున్న గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీలకు మండలంలోని వేటమామిడి హోసన్నా ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి అండర్ -14 ఫుట్‌బాల్ సెలక్షన్లలో ప్రతిభ కనబరిచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఫుట్‌బాల్ జట్టులో వాసా నికేతన్ అభిషేక్, సంగిన వరుణ్ విన్సెంట్ స్థానం సంపాదించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ధన సందీప్ తెలిపారు. అండర్-14 బాలికల ఫుట్‌బాల్ జట్టుకు చెదల విజయ ఎంపికయ్యారని ఆయన వివరించారు. అలాగే జిల్లా స్థాయి అండర్-14 చెస్ విభాగంలో పసలపూడి పార్థు ప్రణీత్, అండర్-17 చెస్‌లో మిరియాల చిన్న బాలుదొర, అండర్-14 షటిల్ బ్యాడ్మింటన్‌కు కలుమల ఐశ్వర్య ఎంపికయ్యారు. జిల్లా స్థాయి ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను బేస్ సంస్థ డైరెక్టర్ డేనియల్ సందీప్, ఎంఈవో మల్లేశ్వరరావు అభినందించారు.

రేపు జిల్లా స్థాయి కుస్తీ పోటీలు



పీడీ అంబటి నూకరాజు

కొయ్యూరు: కొయ్యూరు ఆశ్రమ పాఠశాలలో ఉమ్మడి జిల్లాస్థాయి కుస్తీ పోటీలను ఈ నెల 24న నిర్వహిస్తున్నామని పీడీ, కుస్తీ కోచ్ అంబటి నూకరాజు తెలిపారు. విశాఖ,అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు చెందిన వారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. అండర్ 14,17 విభాగాల్లో బాల బాలికలకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఇక్కడ ఎంపికైన వారు రాష్ట్రస్థాయిలో జరిగే కుస్తీ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

మర్రి కామయ్య కుటుంబానికి గుర్తింపు

ఆయన మనమడు సుధాకర్‌కు సత్కారం



ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో నిర్వహించిన సత్కార సభ

హుకుంపేట: భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉమ్మడి విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో ముఖ్యపాత్ర వహించిన స్వాతంత్ర్య సమర యోధుడు మర్రి కామయ్య కుటుంబానికి గుర్తింపు లభించింది. ఆయన మనుమడు మర్రి సుధాకర్‌ను నేషనల్ కమిషన్ ఆఫ్ షెడ్యూల్ ట్రైబల్ (ఎన్‌సీఎస్‌టీ) సంస్థ ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ (రాజమండ్రి) మంగళవారం జాతీయ స్టేటస్ కమిషన్ మెంబర్ డా.రూప్ నారాయణ్, వీసీఎం జగన్నాథరావు ఘనంగా సన్మానించారు. యూనివర్సిటీలో నిర్వహించిన ట్రైబల్ హీరోస్ ఇన్ ఫ్రీడమ్ స్ట్రగుల్ అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో స్వాతంత్ర్య పోరాటంలో కామయ్య ముఖ్యపాత్ర, తదితర అంశాలపై వారు అభివర్ణించారు. దేశం కోసం పోరాడిన కామయ్య కుటుంబ సభ్యులకు గతంలో ఎవరు గుర్తించకపోయినా ఎన్‌సీఎస్‌టీ సంస్థ ప్రత్యేకంగా గుర్తించడం గొప్పవిషయమని, వారికి రుణపడి ఉంటామని ఆయన మనువడు సుధాకర్ పేర్కొన్నారు. మర్రి కామయ్య ఆశయసాధనకు కృషి చేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మన్యం వాసులకు ఊరట

- ఏజెన్సీలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- చింతపల్లిలో 16.7..
- అరకులోయలో 16.4
- మినుములూరులో 14డిగ్రీల నమోదు

సాక్షి,పాడేరు: ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వాతావరణ మార్పులతో చలిగాలులు కాస్త తగ్గాయి. మంగళవారం చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 16.7డిగ్రీలు,అరకులోయలో 16.4,పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీబోర్డులో 14డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.పొగమంచు తీవ్రత తగ్గింది.మబ్బు వాతావరణం నెలకొంది.

గిరి సమగ్రాభివృద్ధే సీఎం లక్ష్యం

- రూ.730 కోట్లతో 985 రోడ్ల నిర్మాణాలు
- గిరిజన ప్రాంతాల్లో విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం
- ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర,పక్కన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ,సబ్‌కలెక్టర్ అభిషేక్,జీసీసీ,జడ్పీ చైర్‌పర్సన్లు స్వాతిరాణి,సుభద్ర

సాక్షి,పాడేరు: రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధే సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. అరకులోయ,డుంబ్రిగుడ మండలాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అధ్యక్షతన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అరకులోయ మండలం పానిరంగినిలో ఘన స్వాగతం లభించింది. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులంతా పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఐటీడీఏ నిధులతో నిర్మించిన హెచ్‌పీసీఎల్ పెట్రోలు బంక్‌ను ఆయన ప్రారంభించారు.డుంబ్రిగుడ మండలం జైపూర్ జంక్షన్ రోడ్డులో రూ.376 లక్షలతో కార్పొరేట్ లుక్‌తో నిర్మించిన గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. గిరిజన విద్యార్థులు పూలు జల్లి ఘన స్వాగతం పలికారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల భవనాలను అందంగా నిర్మించడంతో పాటు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించిన గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను ఆయన అభినందించారు. ఉప ముఖ్యమంత్రితో పాటు, నేతలంతా థింసా నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గిరిజన విద్యాలయాల్లో నాణ్యమైన విద్యతో పాటు మెనూను అందిస్తున్నామన్నారు. నా చిన్నతనంలో నేను హాస్టల్లో చదువుకున్నానని, నాణ్యమైన భోజనం ఉండేది కాదన్నారు. ఇప్పుడు చికెన్ వంటకాలతో పాటు,సంపూర్ణ పౌష్టికాహారం అందుబాటులో ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఏజెన్సీలో రూ.730కోట్లతో 985 రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. నాబార్డు నిధులు రూ.147 కోట్లతో అదనంగా 577 రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ నాడు-నేడు ద్వారా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. పక్కనున్న ఒడిశాలో సామాజిక పింఛన్లు నెలకు రూ.500 చెల్లిస్తుంటే ఏపీలో రూ.2500 పింఛన్ ఇంటింటికి పంపిణీ చేస్తున్నామని, వచ్చే ఏడాది జనవరి నుంచి రూ.2750కు ప్రభుత్వం పెంచిందన్నారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ అరకులోయ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి సీఎం జగన్ ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు.ఎమ్మెల్యేలను స్వయంగా పిలిచి గిరిజనాభివృద్ధి కార్యక్రమాలపై సీఎం సమీక్షించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి, ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ, సబ్‌కలెక్టర్ అభిషేక్.రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరక్టర్ సోమేశ్వరి, గిరిజన సంక్షేమశాఖ ఈఎన్‌సీ శ్రీనివాస్, పలు మండలాల జెడ్పీటీసీలు శెట్టి రోషిణి, చటారి జానకమ్మ, ఎంపీపీలు ఈశ్వరి, ఉషారాణి, గిరిజన సంక్షేమశాఖ పాడేరు, అరకు ఈఈలు రాజు, వేణుగోపాల్, డిప్యూటీ డైరక్టర్ కొండలరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నేతలు శెట్టి గంగాధరస్వామి, జర్సింగి సూర్యనారాయణ, చెట్టి వినయ్, జీసీసీ డీఎం కురుసా పార్వతమ్మ, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి సురేష్, ఎంపీపీ ఉషా



అరకులోయ పానిరంగినిలో పెట్రోలు బంకును ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, పక్కన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ, జెడ్పీ,జీసీసీ చైర్‌పర్సన్లు

'గడప గడపకు' ఎంతో ఉపయోగం

డుంబ్రిగుడ: గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడమే కాకుండా అభివృద్ధి చేసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. మంగళవారం కొర్రాయి పంచాయతీ సాయినగర్‌లో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పింఛను వస్తుందా అని వృద్ధురాలి అడిగారు. ఇంటికే తెచ్చి ఇస్తున్నారని ఆమె ఎంతో సంతోషంగా చెప్పింది. ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా పింఛన్లు అందిస్తోందన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ఇప్పటివరకు లక్షా10 వేల 645 మందికి లబ్ధిదారులకు అటవీహక్కు పత్రాలు పంపిణీ చేసినట్టు చెప్పారు.శిలావుండగా ఉపముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి తనకు ఆహ్వానం లేదని, అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న రాజన్నదొర



థింసా నృత్యం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పక్కన అరకు ఎమ్మెల్యే పాల్గుణ

వైఎస్సార్‌సీపీకి గిరిజనుల అండ

అరకులోయ రూరల్: గిరిజనులంతా వైఎస్సార్‌సీపీకి అండగా ఉన్నారని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. అరకులోయ పర్యటనలో భాగంగా మండలంలో పద్మాపురం పంచాయతీ యండపల్లివలసలో మంగళవారం ఆయన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు,జిల్లా జెడ్పిచైర్‌పర్సన్ సుభద్ర, జీసీసీ చైర్‌పర్సన్ స్వాతి రాణిలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ ముఖ్యనాయకులు యాసిన్, సర్పంచ్ పెట్టేలి సుస్మిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా పార్టీ శ్రేణులు వారిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల సంక్షేమం కోసమేనన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజల మద్దతు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందన్నారు.



యండపల్లివలసలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న రాజన్నదొర

ధాన్యాన్ని దళారులకు అమ్మొద్దు

- రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్
- వెంకటనగరం ఆర్‌బీకే తనిఖీ



అడ్డతీగల మండలం వెంకటనగరం ఆర్బీకేని తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్

అడ్డతీగల: ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెంకటనగరం రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలను, పనితీరు, సౌకర్యాలు, కార్యక్రమాల నిర్వహణ తదితర వివరాలను ఆయన మండల వ్యవసాయాధికారి ఎం.సువర్ణకుమారి నుంచి తెలుసుకున్నారు. రికార్డులు తనిఖీ చేశారు. రైతులు, సాగు వివరాలపై ఆయన ఆరా తీశారు. రైతులు పండించే ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల్లోనే విక్రయించాలే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకేవైసీ పూర్తిచేసుకున్న ప్రతి ఒక్క రైతుకు ఈ క్రాప్ రశీదులను వందశాతం అందజేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ సహాయకులు,ఉద్యాన సహాయకుల ద్వారా రైతులతో ఎప్పటికప్పుడు మాట్లాడించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గిట్టుబాటు ధరకు విక్రయించుకోమని చెప్పాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ఒక్క కార్యక్రమం రైతులకు వందశాతం చేరేలా చిత్తశుద్ధితో పనిచేయాలని వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు. అనంతరం బొడ్లంక రామాలయం వద్ద రైతులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం ఏర్పాటుచేయనున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మంచి ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్.శ్రీనివాసరావు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, బొడ్లంక సర్పంచ్ బోనెం రాఘవ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: రైతుభరోసా కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ ఆదేశించారు. ఆయన మంగళవారం సాయంకాలం జడ్డంగి రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. మండలంలో త్వరలో ప్రారంభం కానున్న దాన్యం కొనుగోలు కేంద్రాలకు సంభందించి అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేసారు. ప్రతి బస్తాకు (40 కిలోలు) 600 గ్రాముల తరుగు మాత్రమే తీయాలని ఆదేశించారు. ధాన్యంలో తేమ 17శాతానికి లోపు వుండేలా జాగ్రత్త పడాలన్నారు. హమాలి, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, అవసరమైతే రైతుల కాళ్ళాల్లోకి వెళ్లి ధాన్యం కొనుగోళ్ల అధికారులకు, సిబ్బందికి సూచించారు. సివిల్‌సప్లయిస్ డీఎం గణేష్‌కుమార్, తహసీల్దార్ వైవీ. సుబ్రహ్మణ్యాచారి, వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

అంతులేని విషాదం

పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన వారు గోదావరిలో కుటుంబసభ్యుడి అస్థికలు కలిపారు. అనంతరం రాములవారిని దర్శించుకున్నారు. పర్ణశాల, పంచవటి కుటీరాన్ని సందర్శించి తిరిగి బయలుదేరారు. ఇంతలోనే వారికి ఊహించని ఆపద ఎదురైంది. మృత్యువు దారికాసింది. రోడ్డు ప్రమాద రూపంలో ఎనిమిది మంది ప్రాణాలను బలిగొంది. అంతులేని విషాదాన్ని మిగిల్చింది.

- ఎనిమిది మందిని కబళించిన రోడ్డు ప్రమాదం
- అస్థికలు కలిపి తిరిగి వెళ్తుండగా దారి కాసిన మృత్యువు
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- డ్రైవర్ అతివేగమే కారణం
- ప్రమాద బాధితులంతా ఛత్తీస్‌గఢ్ వాసులు



ప్రమాదానికి ముందుకు పంచవటి కుటీరంలో తీసుకున్న ఫొటో



వాహనంలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీస్తున్న పోలీసులు



తీవ్రంగా గాయపడిన బాలుడు దివ్యాంశ్

చింతూరు: కుటుంబసభ్యుడి అస్థికలు కలిపి తిరుగు పయనమైన వారిని మృత్యువు రోడ్డు ప్రమాద రూపంలో కుబళించడం అందర్నీ కలిచివేసింది. జిల్లాలోని చింతూరు మండలం బొడ్డుగూడెం వద్ద జాతీయ రహదారి-30పై మంగళవారం జరిగిన ఘోర ప్రమాదంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు.

ప్రత్యేక వాహనంలో..

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన పదిమంది ప్రత్యేక వాహనంలో అస్థికలు కలిపేందుకు భద్రాచలం వచ్చారు. అనంతరం రాములవారిని దర్శించుకున్నారు. పర్ణశాల పంచవటి కుటీరాన్ని సందర్శించారు. అక్కడ ఫొటోలు దిగారు. మధ్యాహ్నం తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో వారు వస్తున్న వాహనం చింతూరు మండలం బొడ్డుగూడెం వద్దకు రాగానే ఛత్తీస్‌గఢ్ నుంచి ఐరన్ ఓర్ లోడుతో ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టింది. ప్రమాద దాటికి బొలేరో వాహనం ముందుభాగం నుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న పదిమందిలో ఆరుగురు వాహనంలో ఇరుక్కుని తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. గాయాలైన మరో నలుగురిని వెనుక డోరు నుంచి స్థానికులు బయటకు తీసి ఏడుగురాళ్లపల్లి ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటనలో వాహనంలో ప్రయాణిస్తున్న దివ్యాంశ్ ఠాకూర్ తలకు గాయమై ప్రాణాలతో బయటపడ్డారు రవి అనే యువకుడికి తీవ్రగాయమవడంతో అపస్మారకస్థితిలో ఉన్నాడు.

సహాయక చర్యలు ముమ్మరం

ప్రమాద విషయం తెలుసుకున్న చింతూరు ఏఎస్పీ మహేశ్వరరెడ్డి సిబ్బందితో కలసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. బోల్తాపడిన వాహనాన్ని తాడు సాయంతో పైకిలేపి, గునపాలు, రాడ్లు సాయంతో డోర్లను పెకిలించి వాహనం ముందు భాగంలో ఇరుక్కుని పోయిన రెండు మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం వాహనాన్ని పక్కకు తొలగించారు. నిలిచిపోయిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం చింతూరు ఆస్పత్రికి తరలించారు.

డ్రైవర్ నిర్లక్ష్యమే..

బొలేరో వాహనం డ్రైవర్ అతివేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ప్రమాద ధాటికి అందులో ప్రయాణిస్తున్న వారు వాహనంలో ఇరుక్కుపోవడం ప్రమాద తీవ్రతను స్పష్టం చేస్తోంది. ఇటీవల జాతీయ రహదారి-30పై తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసినా అతివేగానికి అడ్డుకట్ట పడటం లేదు.

బకాయిలు చెల్లించాలని ఆందోళన

ఐటీడీఏ ఎదుట కాఫీ రైతుల బైఠాయింపు



ఐటీడీఏ వద్ద ఆందోళన చేస్తున్న కాఫీ రైతులు

పాడేరు రూరల్: పాడేరు ఐటీడీఏ పరిధిలోని కాఫీ రైతులకు చెల్లించాల్సిన రూ.60 కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పాడేరు పట్టణంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఐటీడీఏ పరిధిలోని ఏడు మండలాలకు చెందిన కాఫీ రైతులు పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సినిమాహాల్ సెంటర్ మీదుగా ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ వద్ద బైఠాయించారు. కాఫీ రైతుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గెమ్మెలి చిన్నబాబు మాట్లాడుతూ 2018 నుంచి 2022 వరకు సుమారు 5200 ఎకరాల్లో గిరిజనులు కాఫీ సాగు చేస్తున్నారని తెలిపారు. వీరికి ఐటీడీఏ చెల్లించాల్సిన రూ.60 కోట్ల ప్రోత్సాహక సొమ్మును నేటి వరకు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఏడాది గిరిజన రైతులు సాగు చేస్తున్న కాఫీ గింజలను ప్రభుత్వమే గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. పార్చ్‌మెంట్ కాఫీ కిలో రూ.500, చెర్రీ రూ.300, మిరియాలను రూ.వెయ్యికి కొనుగోలు చేయాలన్నారు. ఐటీడీఏ కాఫీ ప్రాజెక్టు అధికారులకు వినతిపత్రం అందజేశారు. కాఫీ రైతుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

రూ.5.5 కోట్లతో ఎకో టూరిజం ప్రణాళిక

అటవీశాఖ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ మధుసూదనరెడ్డి



స్థల పరిశీలిస్తున్న మధుసూదనరెడ్డి

అనంతగిరి: ఎకో టూరిజం అభివృద్ధికి రూ.5.5 కోట్లతో ప్రణాళిక రూపొందిస్తున్నామని అటవీశాఖ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మర్రిగూడ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎకో టూరిజం ప్రాజెక్టుకు అనువైన స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యంలోని పర్యాటకులకు నూతన అనుభూతి కలిగిచేలా ఎకో టూరిజం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట సీసీఎఫ్ రామ్మోహనరావు, విశాఖపట్నం డీఎఫ్‌వో అనంతశంకర్, పాడేరు డీఎఫ్‌వో వినోద్‌కుమార్, అనంతగిరి రేంజర్ దుర్గాప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

విదేశాంగ విధానంపై చర్చ



సమావేశంలో పాల్గొన్న మాధవి

కొయ్యూరు: భారత విదేశాంగ విధానం బాగుందని అరకు ఎంపీ మాధవి అన్నారు.ఆమె మంగళవారం పార్లమెంట్ హాలులో నిర్వహించిన విదేశీ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం మూలంగా ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుతున్న పరిణామాలు, విదేశాంగ విధానానికి సంబంధించి పలు అంశాలు చర్చించినట్టుగా ఆమె తెలిపారు.

108లో ప్రసవం



శిశువును కుటుంబ సభ్యులకు అందజేస్తున్న ఈఎంటీ రామకృష్ణ

జి.మాడుగుల: మండలంలో భీరం పంచాయతీ అనర్భ గ్రామానికి చెందిన వి.జయరాణికి మంగళ వారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108వాహనానికి సమాచారం అందించారు. ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో సంతబయలు గ్రామం వద్ద మగ బిడ్డను ప్రసవించినట్టు ఈఎంటీ బి.రామకృష్ణ, పైలెట్ కె.వినోద్‌కుమార్ తెలిపారు. జయరాణికి ఇది రెండోవ కాన్పుని, మెరుగైన వైద్యం కోసం పీహెచ్‌సీకి తరలించినట్టు చెప్పారు. తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నట్టు తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి



ట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం

అరకులోయ రూరల్: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానిక పబ్లిక్ స్కూల్ వెనక గల రైల్వే ట్రాక్ వద్ద సోమవారం అర్ధ రాత్రి ఈ ఘటన జరిగినట్టు విజయ నగరం జీఆర్‌పీ ఎస్‌ఐ రవివర్మ, ఆర్‌పీఎఫ్ ఏఎస్‌ఐ మోహన్ తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 50 ఏళ్ల ఉంటుందన్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించామని, మృతుని బంధువులు ఎవరైనా తెలిస్తే సంప్రదించాలని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దళారుల బెడద.. ధరల పతనం

- కించుమండలో వ్యాపారుల సిండికేట్
- గిట్టుబాటు ధర లేక గిరిజన రైతుల ఆవేదన



కించుమండలో క్యాబేజీ బస్తాలు



క్యారెట్ అమ్మకాల కోసం నిరీక్షిస్తున్న గిరిజన రైతులు

సాక్షి, పాడేరు: మైదాన ప్రాంతాల్లో కూరగాయల ధరలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, ఏజెన్సీలో గిరిజన రైతుల నుంచి మాత్రం వ్యాపారులు కారుచౌకగా కొనుగోలు చేస్తున్నారు. అష్టకష్టాలు పడి సేంద్రియ పద్ధతిలో గిరిజనులు సాగుచేస్తున్న కూరగాయలకు గిట్టుబాటు ధర కరువైంది. కించుమండ వారపు సంతలో మంగళవారం సాయంత్రం నుంచే కూరగాయల వ్యాపారం జరిగింది. క్యారెట్, క్యాబేజీ పంట దిగుబడులు ప్రారంభం కావడంతో హుకుంపేట, అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగూడ మండలాలకు చెందిన అనేక గ్రామాల గిరిజన రైతులు భారీగానే క్యారెట్, క్యాబేజీ బుట్టలను అమ్మకానికి తీసుకువచ్చారు. ఎస్.కోట, వడ్డాది. గాజువాక, విశాఖపట్నం, పాడేరు ప్రాంతాలకు చెందిన వ్యాపారులంతా సిండికేట్‌గా మారి కొనుగోలు ధరలను పతనం చేశారు. 20 కిలోల క్యారెట్ గంప రూ.200ధరతోను, 40కిలోల క్యాబేజీ బస్తాను రూ.300తో మాత్రమే వ్యాపారులు కొనడంతో గిరిజన రైతులంతా ఉసూరుమన్నారు. గత వారం కన్నా ధరలను తగ్గించడం దారుణమని గిరిజనులు మండిపడ్డారు. మైదాన ప్రాంతాలలో కూరగాయల ధరలు కూడా తగ్గడంతో ఈ పరిస్థితి నెలకొందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

కానరాని గిట్టుబాటు



కించుమండ సంతలో వ్యాపారులంతా సిండికేట్‌గా మారుతున్నారు. కొనుగోలు ధరలను పతనం చేస్తూ మోసం చేస్తున్నారు.రిటైల్ మార్కెట్‌లో కూరగాయలు ధరలు అధికంగానే ఉన్నప్పటికీ వ్యాపారులు కారుచౌకగా కొనుగోలు చేయడం అన్యాయం. క్యాబేజీ ,క్యారెట్ ను నిల్వ ఉంచుకోలేక తక్కువ ధరకు అమ్ముకుంటున్నాం.

-కిల్లో రామ్మూర్తి, గిరిజన రైతు, కితలంగి పంచాయతి,, డుంబ్రిగుడ మండలం

కలెక్టర్ దృష్టికి ఏజెన్సీ సమస్యలు

రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి

రంపచోడవరం: ఏజెన్సీలోని సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కోరినట్టు రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి తెలిపారు. మంగళ వారం ఆమె ఐటీడీఏ పీవో చాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి విన్నవించినట్టు ఆమె తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆమె తెలిపారు. రంపచోడవరంలో ఆర్థోపెడిక్‌తో పాటు మిగిలిన వాటికి కూడా సదరన్ క్యాంపు నిర్వహించాలని, చింతూరులో సదరన్ క్యాంపు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అంతేకాకుండా ఏజెన్సీలో యువతకు డ్రైవింగ్ లైసెన్స్ మేళా ఏర్పాటు చేయాలని, గిరిజనుల భూములకు సంబంధించి మ్యూటేషన్‌లో ఇబ్బందులు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. గ్రామ సభలు నిర్వహించి మ్యూటేషన్ చేసేందుకు రెవెన్యూ అధికారులకు సూచనలు చేయాలని కోరినట్టు తెలిపారు. మారేడుమిల్లి మండలంలో కుట్రవాడ, వెల్లివాడ రోడ్డు నిర్మాణం కోసం అటవీ అభ్యంతరాలు తొలగించాలని కోరామని ఆమె పేర్కొన్నారు. సదరం క్యాంపులో వికలాంగులకు 40 శాతం వైకల్యం నిర్ధారించడంతో పూర్తి అంగ వైకల్యంతో ఉన్నా పింఛను కోల్పోతున్నారన్నారు. వారికి కొత్త ధ్రువపత్రాలు మంజూరు చేయాలని కోరామని ఎమ్మెల్యే చెప్పారు. కూనవరం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామం పోలవరం ప్రాజెక్టు ముంపులో సగం మునిగిపోతుందని, మొత్తం గ్రామాన్ని ముంపులో గుర్తించాలే చర్యలు తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించారని ఆమె వివరించారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు మంగా బొజ్జయ్య,వడగల ప్రసాద్, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి 15 మందికి గాయాలు



సంఘటన స్థలంలో బాధితులు

చింతూరు: దినకార్యానికి వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తాపడడంతో చింతూరు మండలానికి చెందిన 15 మంది గాయపడిన సంఘటన తెలంగాణ రాష్ట్రం మారాయిగూడెం వద్ద చోటు చేసుకుంది. చింతూరు మండలం అల్లిగూడెం, సూరకుంటతో పాటు ఛత్తీస్‌గఢ్‌లోని మైతాకు చెందిన వలస ఆదివాసీలు దినకార్యం నిమిత్తం ట్రాక్టర్‌పై తెలంగాణలోని దబ్బనూతల కొత్తూరుకు వెళ్లారు. వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ మారాయిగూడెం మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తూ బోల్తా పడడంతో 15 మందికి స్వల్ప గాయాలయ్యాయి.

మహిళ మృతదేహం మార్చురీకి తరలింపు

అనకాపల్లిటౌన్: సాయినగర్‌కాలనీకి చెందిన చిట్టి బోనులక్ష్మి(50) ఆకస్మికంగా మంగళవారం మృతి చెందింది. మృతురాలికి కుటుంబసభ్యులెవరూ రాకపోవడంతో సదా సోషల్ సర్వీస్ బృందం స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయ మార్చురీకి తరలించింది. విషయం తెలుసుకున్న బంధువులెవరైనా పట్టణ పోలీస్‌స్టేషన్‌తో పాటు తమ బృందాన్ని సంప్రదించాలని వారు కోరారు.

క్రీడాకారులకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



విజేతలుగా నిలిచిన విద్యార్థులతో అధికారులు

చింతూరు: విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారా మరిన్ని పతకాలు సాధించాలని చింతూరు సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. గిరిజన గౌరవ ఉత్సవాల్లో భాగంగా ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన స్టేట్ లెవల్ స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌లో పతకాలు సాధించిన విద్యార్థులను ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఐటీడీఏ అన్ని విధాలా తోడ్పాటు అందిస్తోందని, క్రీడలకు కావాల్సిన సౌకర్యాలు, సామగ్రిని తన దృష్టికి తీసుకొస్తే వాటిని అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన పోటీల్లో గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలకు చెందిన 96 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. బాలుర హైజంప్‌లో మొదటిస్థానం, బాలుర, బాలికల కబడ్డీలో మొదటి, ద్వితీయ, బాలికల ఖోఖోలో ద్వితీయ స్థానాలను గెలుచుకున్నారు. బాలుర, బాలికల రన్నింగ్‌లో మూడో స్థానంతో పాటు డ్యాన్సింగ్‌లో మూడో స్థానాన్ని గెలుచుకున్నారు. ఐటీడీఏ ఏవో రాజ్‌కుమార్, ఏటీడబ్ల్యూవో సుజాత, హెచ్ఎం కృష్ణకుమారి, పీఈటీలు సుహాసిని, శ్రీను, దుర్గారావు, ఇంద్రారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

రంపచోడవరం: విశాఖపట్నంలో ఇటీవల జరిగిన గిరిజన గౌరవ దినోత్సవ వేడుకల్లో రంపచోడవరం ఐటీడీఏ తరుపున వివిధ ఆటల పోటీలో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనభరిచిచారు. వారిని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే, డీడీ సీహెచ్ శ్రీనివాసరావులు అభినందించారు.రంపచోడవరంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వివిధ పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులు హాజరయ్యారు. ఏటీడబ్ల్యూఓ రామతులసి, లైజన్ అధికారి బిఎస్ కుమార్, పీడీలు కంగల పోతురాజు, కృష్ణారావు, జి.ధర్మరాజు, బాబూరావు, పీడీ పోతురాజులు పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య



అయోధ్య మృతదేహం

ఎస్.రాయవరం: తిమ్మాపురం గ్రామంలో ఆర్థిక సమస్యలతో వ్యక్తి పురుగు మందు తాగి మృత్యువాత పడినట్టు ఎస్.రాయవరం పోలీసులు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ భూలోక అందించిన వివరాలిలా ఉన్నాయి. తిమ్మాపురం గ్రామంలో కూలి పనులు చేసుకుని జీవించే గుర్రం అయోధ్య (32) రెండు రోజుల క్రితం పొలంలో పురుగు మందు సేవించినట్టు కుటుంబ సభ్యులు గుర్తించి నక్కపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం తుని పాండురంగ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యం అందించినా పరిస్థితి కుదుట పడకపోవడంతో సోమవారం కేజీహెచ్‌కు తరలించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్టు చెప్పారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి దృష్టికి బీసీల సమస్యలు



మంత్రి వేణుగోపాలకృష్ణ సన్మాన సభలో నాగమణి

కొయ్యూరు: బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ దృష్టిలో ఉంచినట్టు రాష్ట్ర కొప్పుల వెలమ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి తెలిపారు.ఆమె మంగళవారం విజయవాడలో నిర్వహించిన వివిధ కార్పొరేషన్ల సంక్షేమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ కార్పొరేషన్లను మరింతగా అభివృద్ధి చేయాలని సూచించినట్టు తెలిపారు. వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు. నాయకులు గాడి సత్యనారాయణ, బంది సుధాకర్ తదితరులున్నారు.

గిరిజన యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

గిరిజన యువతకు చింతపల్లి, చింతూరు ఏఎస్పీలు ప్రతాప్‌శివకిషోర్, మహేశ్వరరెడ్డి సూచనలు



గూడెం కొత్తవీధిలో మాట్లాడుతున్న చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్‌శివకిషోర్, పక్కన సీఐ అశోక్‌కుమార్



గరిమండలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ లోకేష్‌కుమార్

గూడెంకొత్తవీధి: గిరిజన యువత ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేయాలని చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్‌శివకిషోర్ అన్నారు. ఆయన మంగళవారం గూడెంకొత్తవీధి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళా పోలీసులు, గ్రామ వలంటీర్లతో సమావేశమయ్యారు. ప్రత్యేకంగా పోలీసు శాఖ అమలు చేస్తున్న స్ఫూర్తి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ తదితర ఉద్యోగాల భర్తీకి సంబంధించి గిరిజన యువతతో మాట్లాడి వారికి అవగాహన కల్పించాలన్నారు.అర్హులైన గిరిజన యువతీ యువకులకు ఈనెల 30తేదీలోగా సమీప పోలీస్ స్టేషన్లలో అర్హులైన అభ్యర్థులతో దరఖాస్తులు చేయించాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఉండి 18- 28 ఏళ్ల వయసులోపు ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులకు పోలీసుశాఖ ద్వారా ఉచితంగా భోజన వసతి సదుపాయాలు కల్పించి వారికి అవసరమైన శిక్షణలు ఉచితంగా ఇస్తామన్నారు. ఐటీడీఏ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గూడెంకొత్తవీధి సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ అప్పలసూరి, సీలేరు ఎస్ఐ రామకృష్ణ ఉన్నారు.

చింతూరు: కేంద్ర బలగాల్లో కానిస్టేబుల్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని చింతూరు ఏఎస్పీ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన తన కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ 18 నుంచి 28 ఏళ్ల వయస్సు ఉండి, పదో తరగతి పాసైన అభ్యర్థులు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నిమిత్తం చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక పోలీసు స్టేషన్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా నాలుగు మండలాల్లో ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి, ఎంపికైన వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజన్ కేంద్రాల్లో 60 రోజుల పాటు భోజన సదుపాయంతో శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర ఇంటర్నెట్ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు తమను సంప్రదిస్తే వారికి కూడా ఉచితంగా శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు.

కొయ్యూరు: మండలంలోని గరిమండలో మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ చేపడుతున్న స్ఫూర్తి కార్యక్రమం ద్వారా గిరిజన యువతకు ఉద్యోగాల కల్పనపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ బలగాల్లో కానిస్టేబుల్ పోస్టుల వివరాలను తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సమీప పోలీసుస్టేషన్‌లలో సంప్రదించాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి రవాణా, సాగు, సారా అమ్మకాలు చేపటొద్దన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

కారులో ఆరు బస్తాల్లో గంజాయి

ముగ్గురి అరెస్టు, మూడు మొబైల్ ఫోన్లు సీజ్



గంజాయితో పోలీసులకు పట్టుబడ్డ నిందితులు

రోలుగుంట: కుసుర్లపూడి–రొంగలపాలెం మార్గంలో స్కార్పియో వాహనంలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, మరొకరు పరారయ్యారని ఎస్ఐ బి.నాగకార్తీక్ మంగళవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. గంజాయి రవాణాపై ముందస్తు సమాచారంతో సిబ్బందితో కలసి దాడులు చేశామన్నారు. తమను చూసి నిందితులు వాహనం వేగం పెంచడంతో అనుమానంతో వెళ్లి వాహనం ఆపి తనిఖీ చేయగా ఆరు బస్తాల్లో సుమారు 120 కిలోల గంజాయి బయటపడిందన్నారు. వాహనాన్ని సీజ్ చేసి, మూడు మొబైళ్ల స్వాధీనం చేసుకున్నామని, వాహనంలోని ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. నిందితులు ముగ్గురూ నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామానికి చెందినవారని, అలాగే పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నామని అన్నారు.

తల్లికి అంత్యక్రియలను నిర్వహించిన కుమార్తె



తల్లి అంత్యక్రియల కార్యక్రమంలో కుమార్తె అంజి

కె.కోటపాడు: అనారోగ్యంతో మృతి చెందిన తల్లికి కుమారుడిగా అన్నీ తానై అంత్యక్రియలను నిర్వహించింది కుమార్తె అంజి. చౌడువాడ గ్రామానికి చెందిన అప్పలనర్సమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. మృతురాలు అప్పలనర్సమ్మకు ఇద్దరు కుమార్తెలు భవానీ, అంజి ఉన్నారు. కుమారులు లేకపోవడంతో తల్లికి అంత్యక్రియలను చిన్నకుమార్తె అంజి జరిపారు. మృతురాలు అప్పలనర్సమ్మ కుటుంబ సభ్యులు తోడుగా ఉండడంతో అంజి అంత్యక్రియల కార్యక్రమాలను పూర్తి చేసి తల్లి రుణం తీర్చుకుంది.

సక్రమంగా సకాలంలో పౌష్టికాహారం పంపిణీ

కలెక్టర్ సుమిత్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, పక్కన ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే

రంపచోడవరం: ఏజెన్సీలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణుల, బాలింతలు, చిన్నారులకు ప్రతి రోజు పౌష్టికాహారం సకాలంలో అందించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ సమావేశపు హాలులో మంగళవారం సీడీపీఓలు, ఎంపీడీఓలు, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ గర్భిణులు, చిన్నారుల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. చిన్నారులు వారి వయస్సును బట్టి ఎత్తు, బరువు ఉన్నారా లేదా అని పరిశీలించాలన్నారు. మెనూ ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం కల్పించాలన్నారు.

సక్రమంగా సరకుల సరఫరా

అంగన్‌వాడీ కేంద్రాలకు గర్భిణులు, చిన్నారులు రాలేని పరిస్థితిల్లో వారి ఇంటికి వెళ్లి పాలు, గుడ్లు, ఆహార పదార్థాలు అందజేయాలని ఆదేశించారు. గర్భిణులకు నెలకు ఐదు లీటర్ల పాలు ఖచ్చితంగా ఇవ్వాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశవర్కర్ల పనితీరుపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. సీడీపీవోలు, తహసీల్దార్‌లు అంగన్‌వాడీలు సమర్థవంతంగా పనిచేసేందుకు పూర్తిస్థాయి పర్యవేక్షించాలి. అంగన్‌వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు.అంగన్‌వాడీలకు సరకుల సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల గర్భిణులు, చిన్నారుల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు ఉంటే ఎంపీడీఓల దృష్టికి తీసుకురావాలన్నారు. చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలకు రాకపోతే వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి వచ్చేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ప్రతి నెల 20 సెంటర్లు సందర్శించి వాటి పనితీరును పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంపీడీవోలు ప్రతి నెల 15 రోజులకు ఒకసారి ఇంజినీరింగ్ అసిస్టెంటులతో సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి సంబంధించిన టూర్ డైరీ ఆయా అధికారులకు అందజేయాలన్నారు. మహిళా పోలీసుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఎంపీడీఓలను ఆదేశించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే, ఎంపీడీఓలు బాపన్నదొర, ఎం.వి.ఆర్.కుమార్‌బాబు, వీరకిషోర్, చిన్నబాబు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

పరారీలో ఉన్న గంజాయి నిందితుడి అరెస్టు

తుమ్మపాల: గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడిని అనకాపల్లి రూరల్ పోలీసులు మంగళవారం పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. రూరల్ సీఐ ఎ.రవికుమార్ తెలిపిన వివరాలివి. కశింకోట పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి కేసులో నిందితుడుగా ఉన్న లాక్ సింగ్‌చౌహాన్(22) కొంతకాలంగా పరారీలో ఉన్నాడు. అతను మంగళవారం అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్నట్టు గుర్తించి తమ సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నామని, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DISTANCE EDUCATION
■ డిగ్రీ రెగ్యులర్‌లో చదివి మధ్యలో ఆపేసిన వారు A.U. డిస్టెన్స్ ద్వారా ఒకేసారి ఏప్రిల్‌లో పూర్తి చేసుకోవచ్చు. ఈ అవకాశం ఈ ఒక్క సంవత్సరం మాత్రమే. ఫోన్: 73862 63237, 90590 86040 [V-1618]

Real Estate

■ Required 200 to 301 sq.mtrs site, direct VUDA bit for Purchase at Kurmanna palem phase 1, 2, 3, 4, 5, 6, 7 & Simhapuri colony phase. 1, 2. Cell: 88855 16379 [G-5727]

■ విశాఖ, VZM, SKLM, పరిసర ప్రాంతాల వారు మీ పంచాయితీ ప్లాట్లను VUDA ప్లాట్స్‌గా మార్చుకొనుటకు LRS కొరకు దరఖాస్తు చేసుకొన్నవారికి ఎటువంటి అభ్యంతరములు కల్గినచో మాకు సంప్రదించగలరు. ఫోన్: 96763 85022 [V-2322]

FLAT FOR SALE
■ Atchutapuram : 2BHK Flats East Facing - 1050Sft. + 80 Sft Car Parking, West facing - 1075 Sft. + 80 Sft. Car Parkging 31 Lakhs including Registration and GST. Cont : 99899 70228, 84659 33339. Handover in 4 months. [V- 780418]

■ Kurmanapalem : 2 & 3 BHK Flats East Facing - 1125Sft. + 80 Sft Car Parking, West facing - 1460 Sft. + 100 Sft. Car Parking (Lake view) Sft. @ 3600/-. Handover in 4 months. Cont : 99899 70228, 84659 33339. [V- 780419]

■ Flat for sale : Ready to Occupy 1560 East, 1530 West Facing, Bakkannapalem, Madhurawada. Cont : 89850 78853 [V-1149582]

HOUSE FOR SALE
■ వైజాగ్ అగనంపుడి శ్రీనివాస నగర్ 400 చ॥ గ॥లు, 10,000 sft తో నూతనంగా నిర్మించిన సూపర్ డీలక్స్ గ్రూపు హౌస్ మొత్తం అమ్మకం. సంప్ర॥ 9182515124. [C-789330]

PLOT FOR SALE
■ డెంకాడ ని ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయలతో వుడా అప్రూవ్ ప్లాట్స్ అమ్మకం. గజం 9000/-, స్పాట్ రిజిస్ట్రేషన్ , నో బ్రోకర్స్. ఫోన్: 90329 90693 [V- 9839]

LAND FOR SALE
■ అమృతాపురం & కృష్ణంపాలెం వద్ద బిట్లు కలవు. 30 అ॥రోడ్డు, 24 అ॥ రోడ్డు కలదు. విజయనగరం జిల్లాలో కొటకపల్లి వద్ద 27 సెంట్లు, 20 సెంట్లు మామిడితోట కలదు. 40 అ॥ రోడ్డు కలదు. సంప్ర : 99660 13467, 85559 49005, 96666 74224, 96031 90787 [V-791939]

Services

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 443]

T.V. REPAIR
■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791938]

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్, అన్ని కంపెనీలు రిపేరు చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5524]

MARRIAGE SERVICE
■ అన్ని కులములు వారికి 59 రోజుల్లో మొదట / ద్వితీయ వివాహములు చూడబడును. ముందుగా ఎటువంటి ఫీజు అవసరం లేదు. షరతులు వర్తిస్తాయి. ఫోన్: 89776 36484 / 85 [V- 9845]

Wanted

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th, to డిగ్రీ చదివిన ఫ్రెషర్స్ Female కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ ప్రొసెసింగ్ మేనేజర్స్ కావలెను. ఫోన్: 80743 87211 [V-776815]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్ టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-782413]

■ Wanted Female Admin Staff and invest /Partner for a Matrimony Consultancy at MVP, Need a good Communication Skills with Computer Knowledge. 89776 36385. [V-9864]

■ ఐ.టి.ఐ. డిప్లమో, మెకానికల్, ఎలక్ట్రికల్, CNC, బాత్‌రూమ్ క్లీనింగ్ వర్కర్స్ కావలెను. అనుభవం బట్టి జీతం 20 వేలు వరకు. బయోడేటా వాట్సాప్ చేయ్యండి. ఫోన్: 77029 59468 [V-573]

■ ప్రముఖ కార్పొరేట్ కంపెనీకి బిజినెస్ పద్ధతిలో పని చేయుటకు M/F ఏజెంట్లు కావలెను. ఎటువంటి పెట్టుబడి కాని, సేల్స్ కాని చేయనవసరం లేదు. మీ మాటతోనే నెల నెలా అధిక ఆదాయం సంపాదించుకోవచ్చును. చదువు అవసరంలేదు. Cont: ✆ : 79814 88398 [R-5406]

■ మీ ప్రాంతంలో టీవర్స్ జాబ్స్ కలవు. ఆసక్తిగల వారు మీ పేరు, Whatsapp నెంబర్ (అర్హత: 10th ఆపైన) ఈ క్రింది Whatsapp నెంబర్‌కి బయోడేటా పంపగలరు. ఎలాంటి ఫీజు లేదు ✆ 70135 18449 [B-1166442]

■ Wanted Vice Principal, Marketing Managers, Age:25 to 45, Any Degree. Salary:15000 to 20,000/-, Experience preferable. Job Location: Vizag, Gajuwaka. Contact: 8008557071, 8008556073 [G-3723]

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉంటూ పార్ట్ టైం 1గం॥ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు॥ కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. సంప్ర॥ 7032951147 [G-782414]

■ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో కార్గో సూపర్‌వైజర్స్, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్,లోడర్స్ కావలెను. జీ: 20,000/- to 30,000 /-రూం+మీల్స్ ఫ్రీ. Q: 5th to డిగ్రీ.9885185325 [H-778933]

■ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి +భోజనం. జీ: 18K. ఏజెంట్ కమీషన్ 3K. Ph: 7569955551, 9848571888 [H-784933]

■ Part/Full Time Work, Opportunity for all,2-3 Hrs A Day With MNC, Online Support Provided, WhatsApp Name, Age, Qualification. Ph : 9177664423. [HA-699]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr., Q:5th - డిగ్రీ. 10-30 వేలు జీతం. భో+రూ ఫ్రీ. Hyd. ఫోన్: 7995374999 [HA-705]

రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం